ప్రశ్న: హిందూత్వము మరియు బౌద్ధమతమునకు గల భేదమేమి?

జవాబు: వీటి వెలుపల ఉన్నవారికి ప్రత్యేకముగా హిందూత్వములోని సిద్ధాంతపరమైనవాటిని మరియు అద్వైత రూపమును పరిగణనలోనికి తీసికొనినట్లైతే, హిందూత్వము మరియు బౌద్ధమతమునకు మధ్య నిజమైన భేదమేమియు లేనట్లు తరచుగా కన్పించవచ్చును. ఈ రెండును ఒక వ్యక్తి ఒక పెద్దదైన విశ్వమంతటిలో లీనమైపోవుటను సమర్థిస్తాయి మరియు రెండును కర్మ మరియు తిరిగి జన్మనెత్తుట అనే ఆలోచనలను, తుది లక్ష్యాన్ని ఇంకను చేరని ఒక వ్యక్తి యొక్క నాశన స్థితిగా చెప్తాయి. వాస్తవానికి, అన్ని సున్నితమైన తారతమ్యములు అస్పష్టముగా అయ్యేవరకు ఒక వ్యక్తి ఈ రెండు మతములను దృష్టిలోపముతో(మెల్ల కన్నులతో) చూచినట్లైతే, ఆ గమనిక సత్యదూరము కానేకాదు.



ఈ పోలికలు ఇంకా కొంచెము అభివృద్ధిచేయుదును. ఈ ప్రయత్నములో భేదములలో కొన్ని కనబడుటకు ఆరంభించును, అప్పుడు నేను విశిష్టమైన ప్రత్యేకతలను వెలికి తెచ్చుటతో ముగించుదును. ముందుగా, బౌద్ధ మతము ఆరంభములో హిందూత్వములోనుండియే ఒక హిందూత్వ శాఖగా ఉద్భవించినది, అయినప్పటికిని మొదటినుండి అది హిందూ సనాతన ధర్మమునకు విరుద్ధముగానేయుండెను. హిందూత్వము భారత దేశమునకు క్రీ. పూ. 1500లో వారితో అనేక దేవుళ్ళు, అనేక నియమములు మరియు అనేక ఆచారములతో కూడిన మతమును మోసికొని వలసవచ్చిన ఆర్యులచేత తేబడెను. (ఆర్యులు ప్రాచీన కాలములో ఒకానొక సమయాన అద్వైత సిద్ధాంతులు అని నమ్ముటకు చాల మంచి కారణమున్నది కాని అది చాల కాలము క్రితము.) ఆర్యులు భారత దేశములో స్థిరపడుటకారంభించినపుడు, మతము ఇంకా ఎక్కువ దేవుళ్ళతో, నియమాలతో మరియు ఆచారములతో మరియెక్కువ క్లిష్టమైపోయినది.

ప్రత్యేకించబడిన పూజారుల బృందము మతముయొక్క ఏకైక చట్టబద్ధమైన సంరక్షకులుగా వారి హక్కును స్థాపించుకొన్నారు; వారు బ్రాహ్మణులైనారు, మరియు మత సంబంధమైన ఆచారములన్నియు వారిచేతనే నిర్వహించ బడవలసి వచ్చినది. వారి తరుపున మతాచారములు పూజారులచేత సరియైన పద్ధతిలో నిర్వహించబడినంతవరకు మిగతావారందరికి మతము అర్థమైనా కాకపోయినా పర్వాలేదు. ఈ విధంగా, చాలమంది భారతీయుల దృష్టిలో సాధారణ ప్రజలకు వారి మతము, విధులలో భారభరితమైనదిగాను మరియు తరచుగా అర్థరహితమైన కర్మాచరణగాను అయిపోయినది.

కావున, క్రమముగా ఈ పూజారులచేత నిర్వహించబడే మతపరమైన క్రతువుల వెనుక మరింత గొప్పదైన ప్రాముఖ్యతను కనుగొనే విధంగా మతమును సంస్కరించు ప్రయత్నములు విరివిగా ఉండెననుటలో ఆశ్చర్యమేమిలేదు. క్రీ.పూ. ౬వ శతాబ్దములో పూజారులకు సంబంధించిన మతానికి దూరంగా చాల ఉద్యమాలు, పూజారులు వాస్తవానికి ధ్యానించలేని ఆధ్యాత్మిక ఎరుగుదలలోనికి ప్రత్యక్షంగా నడిపించివి.



ఈ విధమైన ఒక ఉద్యమము ఉపనిషత్ వ్రాతలలో వెలువడిన మరియు తరచుగా వేదాంత అని పిలువబడే హిందూత్వమునకు చెందిన అద్వైత రూపము. వేదాంత హిందూత్వము, దేవుళ్ళతో నిండిన ప్రపంచము, మతము మరియు ఆచారములతో కూడిన విశ్వమంతయు భ్రమ అని చెప్పుచున్నది. ఈ విషయములలో ఏవి కూడ వాస్తవానికి నిజము కాదు, ఎవరైనా వాటిని నిజమైనవిగా భావించినయెడల " వాస్తవానికి నిజమైనవి " ఏవో వాటిని పోగొట్టుకొందురు. వాస్తవంగా నిజమైనదేమిటంటే మానస తలంపులకు చెందిన అన్ని తరగతులకు మరియు కారణము(హేతువు)నకు మించిన విశ్వానికి చెందిన ప్రపంచ ఆత్మ బ్రహ్మన్. కాని బ్రహ్మన్, అది అనంతమై ఉన్నరీతిగా, మానవుని ఆత్మ (ఆత్మన్)లోని లోతైన పొరలోని సమరూపము, అందుచేత అది బ్రహ్మన్‌తో మన ఆత్మ యొక్క

సమరూపమును గుర్తించులాగున మనమీద పూచీగా అగును అప్పుడు మరణానంతరము మనము సార్వత్రికానంద(నిర్వాణ) స్థితికి చేరుకొంటాము. ఆ స్థితికి చేరుపరకు, వాస్తవంగా అంతములేని పునర్జన్మ చక్రముమీద మన క్రియల(కర్మ) పరిణామములు తరువాతి మన జన్మ ఏ విధంగా ఉంటుందో అనే నిర్ణయముతో ఒక జన్మనుండి మరియొక జన్మకు కదులుచుండ వలెనని ఖండించబడుతాము(శపించబడుతాము).

అదే సమయములో, బుద్ధుడు(సిద్ధార్థ గౌతము) ఒక మౌలికమైన సందేశమును ప్రసంగించుట ద్వారా కీర్తిని సంపాదించుకొన్నాడు. ఆయన నిజంగా ఏదియును, వేదాంత హిందూత్వములోని బ్రహ్మన్-ఆత్మన్‌యొక్క సమరూపము కూడా ఉనికిలో లేదని బోధించెను. ఒక నిజమైన బ్రహ్మన్‌యొక్క వాస్తవములోనికి ఒక వ్యక్తియొక్క ఆత్మ లీనమైపోవుటకంటె, ఒక వ్యక్తియొక్క ఆత్మలేనితనము నిజంగా గొప్పదైన, చుట్టూ ఆవరించిన శూన్యము(శూన్యత)లో ఒక భాగమని తెలిసికొనవలసిన అవసరమున్నది. ఒక జీవితమునుండి మరొక జీవితమునకు తిరిగి



జన్మనెత్తుటకు నిజమైన ఆత్మ లేనప్పటికిని, ఒకని కర్మయొక్క ఫలితములు ముద్రించబడిన ఒక వ్యక్తియొక్క గుర్తింపు అనంతమైన ఉనికిల(పునర్జన్మల) యొక్క గొలుసులోని ప్రతి లింకుమీద ముద్రవేయబడి ఉంటుంది. ఒక వ్యక్తిని స్పష్టమైన వాస్తవికతనుండి పూర్తిగా వేరుచేయుబడుటకు అనుమతించుట ద్వారానే ఆనందమయ స్థితిగా చిత్రీకరించబడని అన్ని గుర్తింపులను మరియు వ్యక్తిగత ప్రత్యేకతలను ఆర్పివేయు క్రియ " ఊది వేయుట " ద్వారా అంతిమ నిర్వాణ స్థితికి, బుద్ధుని శీలమునకు, ఒక వ్యక్తి తన్నుతాను అర్హుడుగా చేసికొనగలడు.

కాపున వేదాంత హిందూత్వము మరియు బౌద్ధ తత్త్వ శాస్త్రము వ్యతిరేక దిశలలో కదులుచున్నవి. హిందూత్వమునకు, అది ఒక సంపూర్ణ జీవియొక్క అంతిమ నెరవేర్పు అవుతుంది; బ్రహ్మలో లీనమగుట ద్వారా ఒక వ్యక్తి

సమస్తమును అగును. దీనికి వ్యతిరేకముగా బౌద్ధ మతములో, చివరి విశ్లేషణలో శూన్యముగా అగుటకు ఒకడు తన అంతిమ నాశనము కొరకు వేచియుండును. ఇక్కడ మేము చాల సార్లు, ఈ వెబ్ పేజీమీద వక్కాణించి చెప్పాము, హిందూత్వములో చాలవరకు భిన్నత్వమున్నది, ఇదే వివిధ తేడాలు బౌద్ధ మతములో ఉన్నవనుట వాస్తవము. నేను హిందూత్వములో ఒక క్రమమును, మరియు ప్రాచీన బౌద్ధ తత్త్వ శాస్త్రముయొక్క అందించబడిన శ్రమతో కూడిన వర్ణనను మాత్రమే ప్రత్యేకముగా ఉదహరించుచున్నను గొప్పవైన సార్వత్రిక నియమాలను గురించి వ్రాయుచున్నానని దయచేసి గ్రహించండి. అయినను, ఈ రెండు విషయములలో ఈ రెండు మతములు చాల దగ్గరగా ఉన్నట్లు కన్పించుచున్నది.

ఈ మతముల ప్రకారము ప్రజలు నిజంగా జీవించే స్థాయివద్ద ఈ భేదము చాల ఎక్కువగానుండును. సాధారణంగా హిందువులుగాని, బౌద్ధ మతస్థులుగాని గూఢమైన తత్త్వ సంబంధమైన సిద్ధాంతపరమైన భావనల ప్రకారము జీవించరు. ఉద్దేశ పూర్వకముగా వేర్వేరు క్రమములకు చెందిన భావనలను కలిపే పరిస్థితిలో (దక్షిణ తూర్పు ఆసియా లేక ఇండోనేషియాలో కనుగొనవచ్చు) మిమ్మును మీరు కనుగొన్నట్లైతే, హిందూ దేవాలయాలను బౌద్ధ దేవాలయాలనుకొనే అవకాశములేదు. సరళమైన శైలి విషయము ప్రక్కకు పెట్టి - హిందూ దేవాలయములు వెగటు కలిగించునంత రంగులతో సమృద్ధిగా నుండును కాని బౌద్ధ దేవాలయములు సాధారణముగా శైలి విషయములో ఎక్కువ ఐక్యతను కల్గియుండును - కట్టడములు చాల వ్యత్యాసమును కలిగియుండును. హిందూ దేవాలయములో చాలమంది దేవుళ్లలోనుండి ఒక దేవుడు ముఖ్యమైన పవిత్ర స్థలములోనుండును మరియు తరచుగా వారి స్వంత పవిత్ర స్థలములలో వేరే ఇతర దేవుళ్ళను ప్రదర్శించుదురు కాని బౌద్ధ దేవాలయములో బుద్ధుని విగ్రహమే ఎప్పుడును కేంద్రమైయుండును, చాల అరుదుగా వేరే యుగానికి చెందిన బుద్ధునియొక్క విగ్రహములుగాని లేక అదే బుద్ధునియొక్క విగ్రహములుగాని చూస్తాము మరియు అప్పుడు అవి తక్కువ ప్రాముఖ్యతను కల్గియుండును. హిందూత్వములో ఆరాధనలో ప్రాముఖ్యతను వహించేది పూజ, పండ్లు మరియు దీపముల అర్పణ. ధ్యానము మరియు మంత్రోచ్చరణ రెండవ

ఎదుర్కొనవలసి వస్తుంది. క్రైస్తవ్యము దాని తరుపున చేసే అసమానమైన ప్రకటనలు కూడ ఆధారాలతో నిరూపించడానికి వీలుకలిగించేవిగా మీరు గ్రహించాలని నా ప్రార్థన.

- గెర్హార్డ్ వోల్‌బెర్గ్

స్థానమునాక్రమించును కాని బౌద్ధ మతములో ముందు ప్రాముఖ్యమివ్వవలసినవి రద్దుచేయబడును. హిందువు అనుదిన జీవితములో (ఉనికిలో) అన్నిటికంటె ముందు దేవుళ్ళయెడల మరియు ఆత్మలయెడల అతని లేక ఆమె కర్తవ్యములపట్ల దృష్టిని కేంద్రీకరించెదరు, ఒకని నైతిక క్రియలు మరియు దృక్పథాలను ప్రభావితముచేసె కర్తవ్యము; ఒక బౌద్ధ మతస్థునికి మొట్టమొదట అతని లేక ఆమె దృష్టి, నియమాలతో కూడిన కర్తవ్యములు ఉండి తప్పక పాటించాల్సిన క్రియలు మరియు దృక్పథాలమీద కేంద్రీకరించబడి యుండును.

పాశ్చాత్య ప్రపంచములో, ఈ రోజులలో ఒక మంచి అవకాశమున్నది, మనము హిందూత్వమును గూర్చి మరియు బౌద్ధమతమును గూర్చి నేర్చుకొనేటప్పుడు, అన్ని మతములు ఒక ముఖ్య భాగమును సామాన్యముగ కలిగియున్నవన్న ఆలోచనను అప్పటికే కలిగి మరియు ప్రాథమిక వ్యత్యాసములను సవరించుకొనుచూ సరిపెట్టుకొనువారియొద్దనుండి నేర్చుకొంటాము. నేను దానిని మరియెక్కువైన సిద్ధాంతపరమైన స్థాయిలో చూపించవలెనని ప్రయత్నించితిని, ఈ రెండు మతములలోని భావాలకు అందని సిద్ధాంతములలో ఒక నిర్దిష్టమైన పోలిక ఉన్నది, కాని అక్కడ కూడా అవి వ్యతిరేకమైన దిశలను సూచించును. వాస్తవంగా మతాలయొక్క ఆచరణకు వచ్చేసరికి, ఒకే మూసలోనికి అన్ని మతములను కుక్కడానికి ప్రయత్నించే ప్రసిద్ధిచెందిన పాశ్చాత్య ఆదర్శాలు తప్ప, వ్యత్యాసములు చాల స్పష్టమగును. ఈ చిన్న వ్యాసమునకు కొన్ని చిత్రములను చేర్చితిని. ఒకటి హిందూ దేవునికి పూజ చేయుచున్న హిందూ పూజారులది, మరి ఇతర రెండు చిత్రములు బుద్ధుని విగ్రహము మరియు బౌద్ధ చావు కర్మలకు బౌద్ధ సన్యాసులు మంత్రోచ్ఛరణచేయడం. వ్యత్యాసమును చాల సులభముగా గుర్తించుదురని నేననుకొనుచున్నాను.

చివరిగా, ఒక గమనికను మీయొద్ద ఉంచెదను. మతముల మధ్య వ్యత్యాసములు ఉన్నవని అర్థముచేసికొనుట మరియు ఆ వ్యత్యాసములు ఏమిటో తెలిసికొనుట, సరియైన మార్గములోనికి ఒక అడుగు వేయుట. కాని మీరు అక్కడ ఆగకూడదు. మతములు పరస్పరముగా సత్యమును గూర్చిన ప్రత్యేకమైన ప్రకటనలు చేయును కాబట్టి, వాటిలో ఏది సరియైనదో అనే పశ్నను మీరు ఎప్పుడో ఒకసారి